

స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి

30వ వర్ధంతి సభ

ప్రజలే దేవుళ్ళు! సమాజమే దేవాలయం!!

తేది: 18-01-2026
ఆదివారం ఉదయం
గం॥ 10.00లకు

స్థలము:
ఎన్.టి.ఆర్.భవన్,
గుంటూరురోడ్,
ఒంగోలు



ప్రజలారా...
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు
స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి
30వ వర్ధంతి సభ స్థానిక ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయము వద్ద
తేది: 18-01-2026 ఉదయం గం॥ 10.00 లకు,
మరియు ఉదయం 9 గంటలకు రక్తదానశిబిరం
రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యులు
శ్రీ దామచర్ల జనార్ధన్‌రావు గారి అధ్యక్షతన జరుగును.
స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి
విగ్రహము పున:నిర్మాణ ప్రారంభోత్సవము ఉదయం 9.30 గంటలకు
ఒంగోలు అద్దంకి బస్టాండ్ కూడలి వద్ద
ఈ కార్యక్రమములో దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు
శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారు
సాంఘీక సంక్షేమ, సచివాలయ శాఖామంత్రి డా॥ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి గారు
ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి గారు
ఒంగోలు పార్లమెంట్ టి.డి.పి అధ్యక్షులు శ్రీ డా॥ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారు
ఎస్.ఎన్‌పాడు శాసనసభ్యులు శ్రీ బి.ఎన్.విజయ్‌కుమార్ గారు
మరియు తెలుగుదేశంపార్టీ శాసనసభ్యులు, వివిధ కార్పోరేషన్ ఛైర్మన్లు, మాజీ ఛైర్మన్లు, నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మాజీ శాసనసభ్యులు, మేయర్, ఎ.ఎం.సి.ఛైర్మను, మాజీ ఎ.ఎం.సి.ఛైర్మన్లు, కార్పోరేటర్లు, మాజీ కౌన్సలర్లు, కార్పోరేషన్ డైరెక్టర్లు, మాజీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు నందమూరి అభిమానులు విరివిగా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుచున్నాము.

ఉదయం గం॥ 11.30లకు అన్నదాన కార్యక్రమం కలదు

ఇట్లు: ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
మార్కాపురం
బాపట్ల

ఆదివారం 18 జనవరి 2026 పేజీలు 8


## కూటమి హయాంలో...

# దర్శికి అభివృద్ధి వెలుగులు

- దర్శిలో కోట్లాది నిధులతో అభివృద్ధి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- రూ.4.19 కోట్లతో విద్యుత్తు డివిజనల్ కార్యాలయం, రూ.3.90 కోట్లతో సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన
- సంక్షేమ పథకాలు అమలులో ఏపి రోల్‌మోడల్: మంత్రి గొట్టిపాటి
- ఆత్మాభిమానం కోసం పార్టీ స్థాపించిన ఎన్టీఆర్: మంత్రి స్వామి
- దర్శి అభివృద్ధికి తన వంతు సహకారం: ఎంపి మాగుంట
- 18 నెలల్లో కూటమితో అభివృద్ధి, సంక్షేమం: ఎమ్మెల్యే దామచర్ల
- రాష్ట్రాభివృద్ధికి అందరూ తమవంతుగా బాధ్యత: ఎమ్మెల్యే ఉగ్ర
- సూపర్ సిక్స్ పథకాలు పేదలకు వరం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి
- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పనితీరును కొనియాడిన మంత్రులు





కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతుండగా, ఆ మార్పు దర్శి నియోజకవర్గంలో స్పష్టంగా కనిపిస్తోంది. కోట్లాది నిధులతో చేపట్టిన అభివృద్ధి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో దర్శి పట్టణం, పరిసర గ్రామాల్లో ప్రగతి సందడి నెలకొంది. ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటోందని నేతలు స్పష్టం చేశారు. రూ.4.19 కోట్ల వ్యయంతో విద్యుత్ శాఖ నూతన డివిజనల్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన, రూ.3.90 కోట్లతో 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శ్రీకారం.. ఈ పనులు పూర్తయితే దర్శి నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు దీర్ఘకాలికంగా మేలు చేకూరుతుంది.

5 లో...

## నిద్రపోయిన నిఘా..

# కాలు దువ్విన కోడి

- ఉమ్మడి ప్రకాశంలో జోరుగా కోడిపందేల జూదం
- కోట్లలో లావాదేవీలు.. గ్రామాలే కాసినోలుగా మారిన పరిస్థితి
- నిఘా పెట్టాల్సిన పోలీసులే చివరి నిమిషంలో వెనకడుగు
- 'కళ్ళు.. చెవులు' అయిన స్పెషల్ బ్రాంచ్ మౌనం

సంక్రాంతి పండుగను ఆసరాగా చేసుకొని ఉమ్మడి ప్రకాశం వ్యాప్తంగా కోడి పందాలు జోరుగా సాగాయి. కోట్ల రూపాయల్లో బెట్లు తిరిగినప్పటికీ వాటిని అడ్డుకోవాల్సిన పోలీసు శాఖ నిఘా మాత్రం నిద్రలోకి జారినట్టుగా కనిపించింది. పండుగ ముందు కఠిన హెచ్చరికలు, ఆదేశాలు జారీ చేసిన అధికారులు పందేలు మొదలైన వేళ చివరి నిమిషంలో చేతులు ఎత్తేసినట్లుగా పరిస్థితి మారింది. పోలీసు శాఖకు కళ్ళు, చెవులుగా పనిచేయాల్సిన స్పెషల్ బ్రాంచి సైతం ఈ అక్రమ జూదంపై స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది.

6 లో...





8 లో...

# ఆత్మగౌరవానికి అక్షర రూపం ఎన్టీఆర్

- సినిమా నుంచి సింహాసనం వరకూ చరిత్ర సృష్టికర్త
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్
- నేడు ఒంగోలులో ఆధునీకరించిన విగ్రహావిష్కరణ



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఆనందబాబు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలం వలివేరు గ్రామానికి చెందిన మోపర్తి అమృత కుమారి మరియు అమృతలూరు మండలం మూల్పూరు గ్రామానికి చెందిన ఇమ్మల లావణ్య మరియు ఇంటూరు గ్రామానికి చెందిన మద్దల ఆనంద కుమారి లు అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రులలో చేరారు.వైద్యానికి అవసరమైన ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఓసి రూపం లో మోపర్తి అమృత కుమారి కి రూ 49,492 లు,ఇమ్మల లావణ్య కు రూ 49,319 లు,మద్దల ఆనంద కుమారి కి రూ 1,46,075 లు మొత్తం రూ 2,44,886 లు మంజూరు చేసి ఉన్నారు.మంజూరు అయిన మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు ఎల్ వో సి రూపం లో మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు శనివారం అందించారు.



## సూర్య క్యాలెండర్ ఆవిష్కరణ

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: నిరంతరం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళటంలో నేటి దినపత్రిక సూర్య విశేష కృషి చేస్తుందని ఇంకొల్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు కొనియాడారు. ఇంకొల్లు మండల పార్టీ కార్యాలయంలో సూర్య క్యాలెండర్‌ను నాయుడు హనుమంతరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు పార్టీ అధ్యక్షులు రాఘవ, ఇంకొల్లు సొసైటి అధ్యక్షులు కరి శ్రీనివాసరావు, కొణికి సొసైటి అధ్యక్షులు బోడెంపూడి సుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు, వలేరు మార్కు, వడ్లమూడి సాంబయ్య, వెంకట్రావు, కందిమళ్ళ వెంకటేశ్వర్లు, తానికొండ మధు, తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మసముద్రంలో నేత్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రోటరీక్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో తిమ్మసముద్రం గ్రామంలో నేత్రదానం జరిగింది. గ్రామానికి చెందిన చెన్నుపాటి సత్యవతి (79) మృతి చెందగా కుటుంబ సభ్యులు నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఇంకొల్లు రోటరీ అవయవదాన కమిటికి సమాచారం అందించటంతో వారు గుంటూరు శంకర కంటి వైద్యశాల వైద్యులకు సమాచారం అందించారు. శంకరకంటి వైద్యులు తిమ్మసముద్రం వచ్చి కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు దాత కుమార్తె నాగమణి, అల్లుడు వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులను రోటరీ అవయవ దాన కమిటీ ప్రతినిధులు సోమేపల్లి రామ్మోహన్ రావు, జెట్టి స్వామి, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు బలగం కోటేశ్వరరావు, రాఘవ రెడ్డి, కోశాధికారిగోరంట్ల నాగేశ్వరరావులు అభినందించారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలం దగ్గుబాడు గ్రామంలోని మెయిన్ స్కూల్ నందు 2008- 2012 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం పూర్వ గురువులను ఘనంగా సత్కరించారు. పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తమకు విద్యాబుద్దులు నేర్పి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కారణమైన ఉపాధ్యాయులను ఎప్పట్టికీ మరిచిపోలేమన్నారు. 20 మందికి పైగా పూర్వ విద్యార్థులు ఒకేచోట చేరి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో మస్తాన్ ,సీతయ్య తదితరులు పాల్గొన్నారు.



## వన్య ప్రాణులను వేటాడితే కఠిన చర్యలు

**- బీట్ ఆఫీసర్ రమేష్‌బాబు**

బల్లికురవ, మేజర్‌న్యూస్: పక్షులను, వన్యప్రాణులను, వేటాడితే చట్టపర ంగా కఠిన చర్యలు తప్పవని కూకట్లపల్లి అటవీ బీట్ అధికారి కే.రమేష్ బాబు హెచ్చరించారు. శనివారం మండలంలోని కొప్పెరపాడు చెరువు కట్టపై నుండి పక్షులను వేటాడేందుకు ప్రయత్నిస్తున్న చేపల పెంపకం దారులను హెచ్చరించారు. కుందేళ్లు, అడవి పందులు, తాబేలు, జింకలు, పక్షులను వేటాడటం తీవ్ర నేరంగా పరిగణించబడుతుందన్నారు. అలాంటి వారిపై చట్ట ప్రకారం నాన్ బైబుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పక్షులు, పందుల కారణంగా నష్టం జరుగుతుంటే వాటిని బెదిరించి తోలాలే తప్ప, పంట చాలా చుట్టు విద్యుత్ కంచ ఏర్పాటు చేసి పందులను చంపటం అటవీ చట్టంలో కఠిన నేరంగా పరిగణించబడుతుందన్నారు.

## ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన విన్నకోట



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ప్రాంత కీర్తిని దశదిశలా చాటిన అపర దానకర్ణుడు, బందరు వాస్తవ్యులు పేరం గరుడాచలం నాయుడు సామాజిక ఆస్తులను కాపాడుకో వాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు విన్నకోట సురేష్ పిలుపు నిచ్చారు. శనివారం బాపట్లలోని ఎమ్మెల్సీ నివాసంలో విన్నకోట సురేష్, గుటుపల్లి తులసి కుమారి, జనసేన నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. చారి త్రాత్మక 'తూర్పు సత్రం' భూముల పరిరక్షణ, అభివృద్ధిపై ఈ సందర్భంగా సుదీ ర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ; గరుడా చలం నాయుడు త్యాగ నిరతిని కొనియాడారు. "1850వ సంవత్సరంలోనే బాపట్ల తూర్పు సత్రానికి 23 ఎకరాల 47 సెంట్ల భూమిని దానం చేయడమే కాకుండా, బాటసారుల ఆకలి తీర్చడానికి, నిరుపేదల నివాసం కోసం మొత్తం 93 ఎకరాల 81 సెంట్ల మాగాణి భూమిని ధారపోసిన మహనీయుడు ఆయన" అని గుర్తు చేశారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన సత్రం భూములు నేడు ఆక్రమ ణల కోరల్లో చిక్కుకో వడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తూర్పు సత్రం పూర్వ వైభవం కోసం తాము పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ గరుడా చలం నాయుడు విగ్రహాన్ని నెలకొల్పు తామని చెప్పడం బాపట్ల సంస్కృతిని గౌరవించ డమేనని ఆయన ఎమ్మెల్యేను అభినందించారు. కార్యక్రమ ంలో జనసేన నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వివేకా నంద విగ్రహ సమితి ఆధ్వర్యంలో భట్టిప్రోలు స్ఫూర్తి స్థల్ మినీ ట్యాంకుబండ్ వద్ద శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలు వివేకానంద విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పలువురు పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బండారు శ్రీనివాసరావు మాట్లాడు తూ శ్రీకృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్సని,ఆముక్త మాల్యద,భువన విజయం మొదలగు కవితలు స్వయంగా వ్రాయడమే కాకుండా కవి పండితులను సత్కరిస్తూ తెలుగు గౌరవాన్ని దశదిశల దేశమంతటా వ్యాప్తి చెంది గొప్ప రాజుగా కవి పోషకుడిగా కవిగా గుర్తింపు పొందారన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు,యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, పొన్నపల్లి సత్యనారాయణ,చన్న వెంకట ఉమామహేశ్వరరావు, కటకం సాంబశివ రావు,గొడవర్తి మల్లికార్జున రావు,సోమరౌతు వీరశేఖర రావు,జంజనం హేమశంకరరావు, వేల్పూరు శ్రీనివాసరావు,చింతల మురళీకృష్ణ, తిరువీధుల వెంకటేశ్వం ౹రావు(యూత్) తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌కు 25 అర్జీలు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని సంతనూతలపాడు శాసనస భ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కార్యాలయం లో శనివారం జరిగిన ప్రజా దర్బార్ కు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి ప్రజల నుండి వివిధ సమస్య లపై 25 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు బాధితులు తమ సమస్యలపై వివరించి తదుపరి వినతి పత్రాల ను అందజేశారు. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు తదితర వాటికి సంబంధించి ప్రజల నుండి అధికంగా అర్జీలు వచ్చినవి. కొన్ని సమస్యలపై ఎమ్మెల్యే విజయ్ కుమార్ అధికారులతో మాట్లాడి కొన్నింటిని అక్కడే పరిష్కరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే అర్జీదారుల సమస్యలను పరిష్కరించనున్నట్టు ఎమ్మెల్యే విజయ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతనూత లపాడు, మద్దిపాడు,మండలాల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 23న సర్వసభ్య సమావేశం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో ఎంపీపీ వాయల మస్తా నమ్మ అధ్యక్షతన ఈ నెల 23వ తేదీ మధ్యా హ్నం 2 గంటలకు మండల సర్వ సభ్య సమా వేశం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధి కారి బి.సురేష్ శనివారం తెలి పారు. ప్రజా ప్రతినిధులు, అధి కారు లు తప్పనిసరిగా హాజరు కావల సినదిగా ఎంపిడివో తెలిపారు.



## 1984-86 పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమావేశం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని ఆదిమ బడిలో ఆరు, ఏడు తరగతుల చదువుకున్న (1984-86) పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమావేశం శనివారం జరిగిం ది. భవాని సెంటర్ వద్ద జరిగిన ఈ సమావేశంలో పూర్వపు విద్యార్థులు అందరూ కలుసుకొని గత స్మృతులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆనాడు తమకు విద్యాబో ధనలు చేసిన గురువులు దేవ సహాయం శ్రీమన్నారాయణ హరిబాబు లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.




## తడి చెత్త, పొడి చెత్తపై అవగాహన

**డిప్యూటీ ఎంపిడివో రాంప్రసాద్**

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని కంకణంపాడు గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి సేకరించాల్సిన విధానంపై అవగాహన కల్పించి, ప్రతి రోజు చెత్త బండి ద్వారా చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ వద్ద వేయాలని డిప్యూటీ ఎంపీడీవో ఎస్.రామ్ ప్రసాద్ గ్రీన్ గార్డులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## వీరభద్రస్వామి ఆలయంలో అపశ్రుతి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని జగన్నాథపు రం సమీపంలోని మంగళకుంట గ్రామ రెవిన్యూ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా ప్రసిద్ధిచెం దిన వీరభద్రస్వామి ఆలయంలోని నందీశ్వరుని విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఈ దుశ్చర్య వెలుగులోకి రావడంతో స్థానికులు, భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న వెంటనే పొదిలి సిఐ రాజేష్ కుమార్, ఎస్ఐ బ్రహ్మనాయుడు, తహసీల్దార్ కేకే కిషోర్, కుమార్, హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకు న్నారు. అధికారులు ఆలయ పరిసరాలను, ధ్వంసమైన విగ్ర హాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, ఆలయ పవిత్రతకు భంగం కలిగించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ రాజేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో విఆర్ఓలు షేక్. షరీఫ్, కాశీశ్వరరెడ్డి, సర్పంచ్ గంట వెంకటరెడ్డి, విఆర్ఏ కిషోర్, స్థానిక నాయకులు తంగిరాల అనిల్ పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ పనులను త్వరగా పూర్తి చేయాలి: కలెక్టర్



మార్టూరు, మేజర్‌న్యూస్: అన్న క్యాంటీన్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అధికారులకు సూచించారు. శనివారం, మార్టూరు నగరం, సంపత్ నగర్లో చివరి దశకు చేరుకున్న అన్న క్యాంటీన్ పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి, కార్మిక వర్గ ప్రజలకు, చిరు ఉద్యోగులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పౌష్టికాహారాన్ని అతి తక్కువ ధరకే అందించాలనే సంకల్పంతో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తుందని ఆయన చెప్పారు. మార్టూరు నగరం, సంపత్ నగర్ లోని సర్వే నంబర్ 600/సి లోని 30 సెంట్లు కమ్యూనిటీ స్థలంలో అన్న క్యాంటీన్ కొరకు 5 సెంట్ల స్థలాన్ని కేటాయించి పనులు చేపట్టడమైనదని, పనులు చివరి దశకు చేరుకున్నాయని ఆయన తెలిపారు. ఈ అన్న క్యాంటీన్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా త్వరలో ప్రారంభిస్తారని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు పై నగర ప్రజల స్పందనను ఆయన తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్ పక్కనే ఉన్న పరిసరాలను ఆయన పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఎంఎస్ఎమ్ఈ పార్కుల ఏర్పాటుకు మార్టూరు మండలం నాగరాజు పల్లె లో నిర్దేశించిన స్థలమును జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పరిశీలించారు. నాగరాజు పల్లెలోని సర్వేనెంబర్ 445,453, 476 లోని 85 ఎకరాల అసైన్మెంట్ భూమిని ఎం ఎస్ ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్దేశించినట్లు ఆ స్థలాన్ని మ్యాప్ ద్వారా మార్టూరు తాహసిల్దారు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటుకు ముందుగా నిర్దేశించిన సర్వే నెంబర్ 475లోని 53 ఎకరాల ప్రభుత్వ కొండ పోరంబోకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించారు. ఆ స్థల వివరాలను మ్యాప్ ద్వారా తాహాసిల్దార్ కలెక్టర్ కు వివరించారు . మొదటగా ఎంఎస్ ఎంఈ పార్క్ ఏర్పాటుకు నిర్దేశించిన ఈ స్థలాన్ని కాకుండా మరొక స్థలాన్ని ప్రతిపాదనకు గల కారణాలపై జిల్లా కలెక్టర్ తహసిల్దార్ని ఆరా తీశారు. ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటుకు మొదటగా నిర్దేశించిన సర్వేనెంబర్ 475, రెండోసారి నిర్దేశించిన సర్వే నెంబర్ 445,453,476 లలో ఏ ప్రదేశంలో ఎం ఎస్ ఎం ఈ పార్కు ఏర్పాటుకు సాధ్య,సాధ్యం పరిశీలించి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ వినోద్ కుమార్ చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి, మార్టూరు తహసిల్దార్ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, మార్టూరు తాహసిల్దార్ ప్రశాంతి, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# అక్షర ఆంధ్ర- ఉల్లాస్ జయప్రదంగా నిర్వహించాలి

**సూర్యప్రతినిధి, బాపట్ల**



అక్షర ఆంధ్ర- ఉల్లాస్ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కోరారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపై ఎంపీడీవోలు, ఎంఈఓ లతో శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం లక్ష్యం మేరకు మార్చినాటికి 51,786 మంది వయోజనులకు అక్షరాభ్యాసం చేయాలని కోరారు. ఆ దిశగా అధికారులు పనిచేయాలని, శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన యాప్ లో వివరాలను నిక్షిప్తం చేయాలన్నారు. విద్యార్థుల బయోమెట్రిక్ నవీకరణ 7,651 పెండింగ్ లో ఉందని, తక్షణమే లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. విద్యార్థుల ఈ కేవైసీ పూర్తి చేయాలన్నారు. తల్లికి వందనం పథకం కింద 650 మందికి సాంకేతిక సమస్యలతో నగదు అందలేదని, వాటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. జిల్లాలో 685 మంది డ్రాప్ అవుట్స్ ఉన్నట్లు గుర్తించామన్నారు. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పాఠశాలలకు ఎందుకు వెళ్లడం లేదో విచారణ జరపాలని ఆదేశించారు. ఈ అంశంపై అధికారులలో నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఎంపిక చేసిన కుటుంబాల సర్వే వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ చెప్పారు. సచివాలయాల సిబ్బంది ఆన్ లైన్ హాజరు కచ్చితంగా ఉండాలన్నారు. వివిధ రకాల పన్నుల రూపంలో వచ్చిన నగదును ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు చెల్లించాలని ఆదేశించారు. సచివాలయాల సిబ్బంది డిప్యూటేషన్ రద్దు చేస్తామన్నారు. కలెక్టర్ ద్వారా అనుమతి ఉన్న వారికి మాత్రమే డిప్యుటేషన్ లు ఉంటాయని, మిగిలినవన్నీ రద్దుచేసి వారి స్థానంలో పనిచేయాలన్నారు. సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని తెలిపారు. ఆ సమయంలో గైర్హాజరు ఉంటే వారిపై తక్షణమే చర్యలు ఉంటాయని సూచించారు. సమావేశంలో వయోజన విద్య జిల్లా నోడల్ ఆఫీసర్ మధుసూదన్ రావు, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఆఫీస్ పనితీరు మెరుగుపరచాలి: ఎస్పీ ఉమామహేశ్వర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**



పోలీస్ శాఖ పరిపాలనలో భాగంగా ఈ ఆఫీస్ పనితీరు మెరుగు పరచాలని బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ సూచించారు. పోలీస్ శాఖలో ఎంప్లాయి సర్వీస్ మాడ్యూల్స్ (జుబీ) ప్రక్రియను 100% పూర్తి చేసిన మొట్టమొదటి జిల్లాగా బాపట్ల పోలీస్ శాఖ నిలిచిందన్నారు. ఈ ఆఫీస్ నిర్వహణపై డీపీఓ అధికారులకు పలు సూచనలు చేశారు. సిబ్బంది సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు ఈ ఆఫీస్ ఒక వేదికగా భవిష్యత్తులో పూర్తిగా పేపర్‌లెస్ విధానంలోనే అన్ని సేవలు అందించాలన్నారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాలు, డిఎస్పీ కార్యాలయాలు మరియు జిల్లా పోలీస్ కార్యాలయం ఇలా ప్రతి విభాగం ఈ-ఆఫీస్‌తో అనుసంధానం కాబోతున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల ఎటువంటి పేపర్ ఉపయోగించకుండా అత్యంత వేగంగా, పారదర్శకంగా ఫైళ్ల కదలిక ఉంటుందని వివరించారు. ఇప్పటికే పోలీస్ శాఖలో ఎంప్లాయి సర్వీస్ మాడ్యూల్స్ (జుబీ) ప్రక్రియను 100% పూర్తి చేసిన మొట్టమొదటి జిల్లాగా బాపట్ల పోలీస్ శాఖ నిలిచిందని పేర్కొన్నారు. ఈ విధానం అమలులోకి రావడం వల్ల సిబ్బందికి కావాల్సిన సెలవులు మరియు ఇతర సేవలు అన్నీ అంతర్జాల వేదికగానే అందుతాయని, దీనివల్ల సిబ్బందికి సమయం ఆదా అవ్వడమే కాకుండా కార్యాలయాల చుట్టూ తిరిగే ప్రయాణ భారం కూడా తగ్గుతుందని తెలిపారు. ఫైల్స్ పోతాయనే ఆందోళన ఉండదని, ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు పెండింగ్‌లో ఉన్న సమస్యలపై పర్యవేక్షణ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. ఈ ప్రక్రియపై సిబ్బందికి త్వరలోనే శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీనివాసరావు గారు, సోషల్ మీడియా సెల్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ మరియు ఇతర పోలీస్ అధికారులు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: పామూరు మండలం బొట్లగూడూరు గ్రామంలో దాడిలో గాయపడిన ఆటో డ్రైవర్‌ను ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శనివారం పరామర్శించారు. దాడికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఇలాంటి ఘటనలు జరగడం విచారకరమన్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ సీనియర్ నాయకులు గాయం తిరుపతిరెడ్డి ఉన్నారు.

## నేడు ఎన్టీఆర్ వర్ధంతి



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన తాళ్లూరులో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి పేదల పాలిట పెన్నిధి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సీనియర్ నాయకులు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, క్లస్టర్లు/యూనిట్/బూత్ ఇంచార్జిలు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నామని ఆయన అన్నారు.



## భైరవకోనలో భక్తుల కోలాహలం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్దిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో సంక్రాంతి పండుగ అదేవిధంగా సెలవులు కావడంతో భక్తులు, పర్యాటకులు అధికసంఖ్యలో పాల్గొనడంతో భైరవకోన పరిసరాలు భక్తజనసందడి నెలకొన్నది. ఈ సందర్భంగా భక్తులు, పర్యాటకులు స్థానిక జలపాతం వీక్షించి అనంతరం త్రిముఖదుర్గ



భర్గలేశ్వరస్వామి, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి, ఇతర శివలింగాలను దర్శించుకుని అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు అధ్వర్యంలో అన్నివసతులు కల్పించారు. అదేవిధంగా సంక్రాంతి పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాల్లో ఉంటున్న పలువురు స్వగ్రామాలకు తరలిరావడంతో భైరవకోన సందర్శించడంతో భైరవకోన పరిసరాలు కోలాహలంగా సందడి నెలకొన్నది.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శనివారం 2005–06 బ్యాచ్ సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆ బ్యాచ్‌కి సంబంధించిన శ్రీనివాసులురెడ్డి బత్తుల కృష్ణకుమారి అధ్వర్యంలో ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఆ బ్యాచ్‌కి సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు తన అనుభవాలను గురించి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం వారు చేస్తున్న ఉద్యోగాలు వ్యాపారాలు అనుభవాల గురించి మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి పి తిరుపతయ్య రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఆర్‌వి నారాయణ, రాయగుంటపల్లి హెచ్ఎం భాస్కర్ రెడ్డి, టీచర్లు రమేష్, సురేష్, మేరీ తదితరులు పాల్గొన్నారు.



## కమిషనర్‌ను కలిసిన టిడిపి నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మారుతీ రావు ను తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం పట్టణంలోని పలు సమస్యలపై కమిషనర్ తో చర్చించారు. పొదిలి పట్టణ అభివృద్ధికి, ప్రజ ల మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భ ంగా నాయకులు పేర్కొన్నారు. కమిషనర్ మారుతీ రావు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో రాజకీయ నాయకులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ షేక్ జిలానీ భాష, సామి రాజా, షరాబు మారి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు: ఎమ్మెల్యే బిఎన్




చీమకుర్తి, మేజర్‌న్యూస్: క్రీడలతో యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, చీమకుర్తిలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చీమకుర్తి పట్టణ టిడిపి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటు ఫైనల్ మ్యాచ్, బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. క్రీడాకారులలో ప్రతిబిను వెలికి తీసేందుకు ఇది ఒక చక్కని వేదికని ఇంత మంచి కార్యక్రమం చేపట్టి విజయవంతం చేసిన ప్రవాస ఆంధ్రులు యడ్లపల్లి శ్రీనివాస్, ఈర్ల వంశీ టిడిపి నాయకులు యడ్లపల్లి రామబ్రహ్మం, పట్టణ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, యడ్లపల్లి సురేష్, గొల్లపూడి కోటేశ్వరరావు (చౌదరి), గొల్లపూడి తిరుమల, గొల్లపూడి సుమంత్, కమిటీ సభ్యులందరికీ ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎం.వై.సి.సి., వర్సెస్ బి.డి.ఎం.,ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఉత్కంఠ పోరు మధ్య ఎం.వై.సి.సి., టీమ్ గెలుపొందగా, బి.డి.ఎం.టీం రన్నర్స్‌గా నిలిచారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎమ్మెల్యే బి.ఎన్.విజయ్ కుమార్ చేతుల మీదుగా మొదటి బహుమతిగా లక్ష రూపాయలు, రెండవ బహుమతిగా 50వేలు, మూడవ బహుమతిగా 25వేల రూపాయలతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, మండల పార్టీ నాయకులు, నియోజకవర్గ తెలుగు యువత, పట్టణ తెలుగు యువత అధిక సంఖ్యలో టిడిపి అభిమానులు పాల్గొన్నారు.



## ప్రజల సంక్షేమం ప్రాంతీయ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

అద్దంకి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ పర్యటనకు వెళ్తున్న సందర్భంగా మార్గమధ్యంలోని అద్దంకి భవాని సెంటర్ వద్ద ఓ టీ షాప్ వద్ద కొద్దిసేపు ఆగిన మంత్రులు, ప్రజాప్రతినిధులు స్థానికులతో కలిసి టీ తాగుతూ క్షేమ సమాచారాలు తెలుసుకుని, ప్రాంతీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులు డోలా బాల వీరాంజనేయస్వామి,గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు స్థానికులతో మాట్లాడారు. ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే సమర్థవంతమైన, స్పందనాత్మక పాలనకు మూలాధారమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధియే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వారు స్పష్టం చేశారు.

## సిసి రోడ్లు పనులకు శంకుస్థాపన చేయనున్న మంత్రి, ఎమ్మెల్యే




యద్దనపూడి మేజర్‌న్యూస్: మండలం అనంతవరం గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.కోటి వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనులు గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టనున్నారు. మరియు అనంతవరం గ్రామంలో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక పోటీల ముగింపు వేడుకల్లో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు గుద్దే పాండురంగారావు తెలిపారు.

## తిరుమలనాథస్వామి దేవస్థానంలో ప్రత్యేకపూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె సమీపంలో తిరుమలకొండపై వెలసిన అతిపురాతన శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామి దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీదేవి భూదేవి సమేత తిరుమలనాథస్వామికి పంచామృత అభిషేకం పూజలుచేసి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను స్వామివారి సేవకులు రామ్మూర్తి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం స్వామివారికి నైవేద్యం సమర్పించి కర్పూర హారతులు ఇచ్చారు. శనివారం కావడంతో భక్తులు అధికంగా పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఎమ్మెల్యే కందులను మర్యాదపూర్వకంగా కలిసిన వాకా



పొదిలి, మేజర్ న్యూస్; మార్కాపురంలోని వ్యవసాయ మార్కెట్ లో తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రముఖ నాయకులు, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మండల నాయకులుతో కలిసి శనివారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే కందులకు వాకా వెంకటరెడ్డి గజమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వాకా వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడినై పార్టీలో కొనసాగుతున్నానని, రాబోయే రోజుల్లో మార్కాపురం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే కందులకు విన్నవించారు. కందుల నారాయణ రెడ్డి నాయకత్వంలో పనిచేయడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, మాదాలవారిపాలెం సొసైటీ అధ్యక్షులు ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ షేక్ రసూల్ మహమ్మద్, మండల కన్వీనర్ దోర్నాల అంజిరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్, మాజీ మండల అధ్యక్షులు మీగడ ఓబులరెడ్డి, ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మాజీ వార్డు సభ్యులు షేక్ షహీద్, మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, యూత్ పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. తన పిలుపు మేరకు మర్యాదపూర్వక సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు, అభిమానులకు వాకా వెంకట రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి పాటుపడదామని పిలుపునిచ్చారు.

## వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో అన్నా



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయిసమావేశంఆంజనేయస్వామి కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం నియోజకవర్గ వైసిపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు హాజరయ్యారు. చెన్నారెడ్డిపల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి కల్యాణ మండపం వేదికగా జరిగిన ఈ సమావేశానికి వైసిపీ శ్రేణులు, గ్రామస్తులు అధికసంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, స్థానిక సమస్యలపై కార్యకర్తలతో అన్నా రాంబాబు చర్చించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకుఅండగాఉంటాననిభరోసా ఇచ్చారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని,ఎలాంటిఇబ్బందులు ఎదురైనా అధైర్యపడవద్దని సూచించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలపక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. గ్రామీణస్థాయి నుంచే పార్టీని తిరిగి బలోపేతంచేసే దిశగా అందరూ ఐకమత్యంతో పనిచేయాలని దిశానిర్దేశంచేశారు. ఈ కార్యక్రమంలోవైసిపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు వెన్నా హనుమారెడ్డి, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి,సుబ్బారెడ్డి, జడ్పిటిసి వెన్నా ఇందిరా, కందుల తిరుపాలు, వైసిపీ పార్టీ మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, చెన్నారెడ్డి పల్లి సర్పంచ్ కుందురు సుబ్బులు, ఎంపీటీసి పొట్లపాటి వెంకటయ్య, చెన్నారెడ్డిపల్లి నాయకులు కుందురు సత్యనారాయణ రెడ్డి, అరికట్ల వెంకట నారాయణ రెడ్డి, కుందురు శ్రీకాంత్ రెడ్డి, చెన్నారెడ్డి పల్లి గ్రామ వైసిపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## విద్యార్థినికి రవికిరణ్ ఆర్థిక సాయం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో నివసించే మన్నెం గోపి కుమార్తె 9వ తరగతి చదువుతున్న శిరీష క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపల్లి రవికిరణ్ అనుచరులచే రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జా రవి,లుక్క అశోక్,కాట్రగడ్డ గోపాల్,కాట్రగడ్డ పవన్,ఉయ్యూరు కృష్ణ,గుర్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన మారుతి రావు ను పలువురు నాయకులు శనివారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాదిరెడ్డిపాలెం డైరెక్టర్ బత్తిన ఓబయ్య, టీడీపీ యువ నాయకులు బత్తిన వెంకటరావు , చల్ల ఏడుకొండలు కమిషనర్ మారుతి రావును కలిసి పుష్పగుచ్ఛం అందజే శారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. నూతన కమిషనర్ సారథ్యంలో పొదిలి నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షిం చారు. పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి, పారిశుధ్య మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ, పట్టణ అభివృద్ధికి అందరి సహకారం కావాలని కోరారు.





# కూటమి హయాంలో దర్శికి అభివృద్ధి వెలుగులు

**దర్శిలో కోట్లాది నిధులతో అభివృద్ధి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**రూ.4.19 కోట్లతో విద్యుత్తు డివిజనల్ కార్యాలయం, రూ.3.90 కోట్లతో సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన**

**దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పనితీరును కొనియాడిన మంత్రులు**

సూర్యప్రతినిధి, ఒంగోలు

కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి వేగం పుంజుకుంటోందని దర్శి నియోజకవర్గంలో నిర్వహించిన కార్యక్రమాలు స్పష్టంగా తెలియజేశాయి. విద్యుత్ మౌలిక వసతుల బలోపేతం, ప్రజా రవాణా సౌకర్యాలు, సాంస్కృతిక విలువలకు ప్రాధాన్యం ఇస్తూ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎస్‌ఎన్‌పాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, దర్శి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొని మాట్లాడారు. దర్శి పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.4.19 కోట్ల వ్యయంతో విద్యుత్ శాఖ నూతన డివిజినల్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. పట్టణంలోని పొదిలి రోడ్డులో రూ.3.90 కోట్లతో 33/11 కె.వి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సబ్‌స్టేషన్ పూర్తయితే దర్శి పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రానుందని అధికారులు తెలిపారు. అంతేకాక ముండ్లమూరు మండలం ఉల్లగల్లులో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన బాటలోనే ప్రజాహిత పాలన కొనసాగుతుందని నేతలు




పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల సౌకర్యార్థం పసుపుగల్లు గ్రామంలో నూతన బస్‌షెల్టర్‌ను ప్రారంభించారు. ఈ బస్ షెల్టర్‌తో ప్రయాణికులకు తగిన ఆశ్రయం, భద్రత లభిస్తుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని కాపాడిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి కొనియాడారు. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు ఉపయోగపడే ఎన్నో విప్లవాత్మక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని, అందులో 2 రూపాయలకే కిలో బియ్యం, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్థిలో సగం హక్కు కల్పించడం, పక్కా ఇల్లు వాటివి ఉన్నాయన్నారు. అదే మార్గంలో సీఎం చంద్రబాబు నాయుడు కూడా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం కష్టపడుతున్నారని చెప్పారు. కృష్ణా – గోదావరి అనుసంధానం చేసి గోదావరి నీళ్లను కృష్ణకు తీసుకువచ్చిన ఒక గొప్ప ముఖ్యమంత్రి దొరకడం మన అదృష్టమన్నారు. రాబోయే రోజుల్లో రాజధానిని కూడా పూర్తి చేస్తామన్నారు. ప్రజలు కోరుకున్నట్లుగానే దర్శిని అద్దంకి రెవెన్యూ డివిజన్ లో కలపడం జరిగిందన్నారు. దర్శి నియోజకవర్గాన్ని కూడా ప్రకాశం జిల్లాలో ఉంచామని తెలిపారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి అభివృద్ధిని అడ్డుకున్న దుర్మార్గపు పాలన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో జరిగిందని విమర్శించారు. రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేసి పెట్టుబడిదారులను భయపెట్టారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగాల కల్పన దిశగా గ్రీన్ ఎనర్జీ రంగంలో భారీ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నాయకులు వ్యక్తిగత భేదాభిప్రాయాలను పక్కన పెట్టి కలిసికట్టుగా పని చేయాలని గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనే స్వామి మాట్లాడుతూ దొనకొండలో బి.డీ.ఎల్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేలా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, దొనకొండను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. 2014–2019లో దర్శికి డ్రైవింగ్ స్కూలు మంజూరు చేస్తే గత ప్రభుత్వం దాన్ని నిలిపివేసిందని, మళ్లీ పునఃప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు.

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అబివృద్ధి, సంక్షేమం రెండు కళ్లులా పని చేస్తుందన్నారు. దర్శి నియోజకవర్గ అభివృద్ధిలో తన వంతు కృషిని పూర్తిస్థాయిలో అందిస్తానని స్పష్టం చేశారు. ఎంపిగా దర్శి ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో దర్శికి సముచిత వాటా కల్పిస్తామని తెలిపారు.

ఒంగోలు ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అనేక అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో రాష్ట్ర అభివృద్ధికి అందరూ తమవంతు బాధ్యత నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మట్లాడుతూ కూటమి హయాంలో దర్శికి సబ్ స్టేషన్లు, రోడ్లు, కాలువలు, మంచి నీటి ట్యాంకులు వచ్చాయని తెలిపారు. అభివృద్ధిని వికేంద్రీకరించి అధికార యంత్రాంగం ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అబివృద్ధి, సంక్షేమంతో ముందుకు వెళుతుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులే అందుకు నిదర్శనం అన్నారు.

దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి.లక్ష్మీ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తున్నామని వెల్లడించారు. వాటితో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా నూతనంగా ప్రారంభించిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాపారావు, ఏపిసిపిడిసిఎల్ ఎస్‌ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈ పాలగిరి శ్రీనివాసులు, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



# నిద్రపోయిన నిఘా.. కాలు దువ్విన కోడి



సూర్యప్రతినిధి, ఒంగోలు

సంక్రాంతి పండుగ అంటే సంప్రదాయాలు, పల్లె సంబరాలు, కుటుంబ కలయికలు. కానీ ఈసారి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పండుగ సంబరాల వెనకడ కోడి పందాల జూదం నిశ్శబ్దంగా కాకుండా బహిరంగంగానే సాగింది. మండలాల వారీగా, గ్రామాల వారీగా ఏర్పాటైన పందెం మైదానాలు కోట్ల రూపాయల బెట్లకు వేదికలుగా మారాయి. పండుగకు ముందే కోడి పందాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు శాఖ ప్రకటనలు చేసింది. ప్రత్యేక బృందాలు, నిఘా వ్యవస్థ, స్పెషల్ బ్రాంచ్ రిపోర్టుల ఆధారంగా ముందస్తు చర్యలు ఉంటాయని చెప్పిన అధికారులుడ వాస్తవంగా మాత్రం పందాలు మొదలైన వేళ నిష్క్రియాత్మకంగా వ్యవహరించారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పందాల నిర్వహణకు ముందే ఏర్పాట్లు జరిగాయి. రహదారులు మూసివేత, తాత్కాలిక స్టేజీలు, పార్కింగ్ ఏర్పాట్లు, భారీగా కోడి పెంపకం ఇవన్నీ స్థానికంగా ఉండే పోలీసు అధికారులకు తెలియకుండా జరగడం సాధ్యమేనా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్కో పందెం వద్ద లక్షల్లో, కొన్ని చోట్ల కోట్లలో బెట్లు తిరిగినట్టు సమాచారం.

## నిఘా ఎందుకు విఫలమైంది?

పోలీసు శాఖకు సమాచారాన్ని అందించాల్సిన స్పెషల్ బ్రాంచి పాత్ర పై ఇప్పుడు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అక్రమ కార్యకలాపాల పై ముందస్తు సమాచారం అందించాల్సిన ఈ విభాగండకోడి పందాల విషయంలో మాత్రం పూర్తిగా మౌనం పాటించిందన్న ఆరోపణలు ఉన్నాయి.

## తెలిసే వదిలేశారా?

చిన్నచిన్న కేసుల్లో వెంటనే స్పందించే వ్యవస్థడ కోట్ల రూపాయల అక్రమ జూదం విషయంలో ఎందుకు నిస్సహాయంగా మారిందన్నది ప్రధాన ప్రశ్న. కొన్నిచోట్ల పేరుకే కేసులు నమోదు చేసి, నిర్వాహకులను వదిలేయడండ'పైస్థాయి ఆదేశాలే కారణమా?' అన్న అనుమానాలకు దారితీస్తోంది. ఈ స్థాయి కోడి పందాలు పోలీసులకు తెలియకుండా జరిగాయంటేడఅది వ్యవస్థను తక్కువ అంచనా వేసినట్లే అవుతుంది.

## తెలియకుండా జరగడం అసాధ్యం?

ముందస్తు ఏర్పాట్లు.. పందాలకు రోజుల ముందే కోడి సేకరణ, మైదానాల సిద్ధం, రహదారి మళ్లింపులు జరిగాయి. ఇవన్నీ స్థానిక పోలీసులకు కనిపించకుండా జరగడం సాధ్యమా? జనం కదలికలు, వందల సంఖ్యలో జనం, వాహనాలు, బెట్లతో కూడిన హడావుడినిఘా వ్యవస్థకు ఇది రెడ్ అలర్ట్ కావాల్సిన విషయం. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమాచారం సేకరించాల్సిన స్పెషల్ బ్రాంచి పూర్తిగా మౌనం పాటించిందంటే 'తెలియలేదు' అన్న వాదన నిలబడదు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగకు కోడి పందాలు జరుగుతాయన్న విషయం పోలీసు శాఖకు కొత్త కాదు. ముందస్తు ప్రణాళిక లేకపోవడం అనుమానాస్పదం.

## కోడి పందేలపై స్పెషల్ బ్రాంచ్ మౌనం ?

సంక్రాంతి పండుగను ఆసరాగా చేసుకొని ఉమ్మడి ప్రకాశం జిల్లావ్యాప్తంగా కోడి పందాలు జోరుగా సాగిన నేపథ్యంలో, వాటిపై నిఘా పెట్టాల్సిన స్పెషల్ బ్రాంచి స్పందించకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అక్రమ కార్యకలాపాలపై ముందస్తు సమాచారాన్ని సేకరించి పోలీసు శాఖకు అందించాల్సిన ఈ విభాగం, కోట్ల రూపాయల జూదం జరుగుతున్న ప్పటికీ మౌనం పాటించిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా పండుగల సమయంలో జరిగే అక్రమ కార్యకలాపాలపై స్పెషల్ బ్రాంచి ముందుగానే సమాచారం సేకరిస్తుంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు విస్తరించిన నెట్‌వర్క్ ద్వారా నిఘా నివేదికలు సిద్ధం చేస్తుంది. అయితే ఈసారి ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కోడి పందాలు బహిరంగంగా సాగినప్పటికీ, ఆ సమాచారంపై తగిన చర్యలు జరగలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ పోలీసు వ్యవస్థకు తెలియకుండా జరగడం సాధ్యం కాదన్నది పలువురి అభిప్రాయం. ఈ నేపథ్యంలో స్పెషల్ బ్రాంచి ఏ స్థాయిలో సమాచారం సేకరించింది? ఆ సమాచారం ఎవరి వరకు చేరిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## ఉపేక్షేనా? వ్యూహమా?

పండుగ సమయంలో ప్రజా ఒత్తిళ్లు, సామాజిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని కఠిన చర్యలు తీసుకోలేదన్న వాదన ఒకవైపు వినిపిస్తుండగా, మరోవైపు ఇది నిఘా వైఫల్యమేనన్న విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా స్పెషల్ బ్రాంచి నుంచి గట్టి హెచ్చరికలు లేకపోవడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది.



# ఇంటి పన్నులు వసూళ్ళపై ప్రత్యేక నిఘా పెట్టాలి: వీరభద్రాచారి

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు కనీస వసతుల కల్పనకు నిధులు లేక విలలాడుతున్నాయని సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జి.వీరభద్రాచారి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సంఘ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మరో రెండు మాసాల్లో ఆర్థిక సంవత్సరం పూర్తవుతుందని అయినప్పటికీ నేటి వరకు ఇంటి పన్నుల వసూలులో ఎలాంటి పురోగతి లేదన్నారు. పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు, కార్మికులకు జీతాలుకూడా ఇవ్వలేనిదశలో ఉన్నాయని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయితీల ఖాతాలకు జమ కావడం లేదన్నారు. తక్షణమే ఇంటి పన్నుల వద్దులుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సర్పంచుల సంఘం జిల్లా పంచాయితీ అధికారులను కోరుతున్నట్లు వీరభద్రాచారి తెలిపారు. కొన్ని గ్రామ పంచాయతీలులో పన్ను కొంత మేర వసూలు అయినప్పటికీ జమ చేయకుండా దుర్వినియోగం అవుతున్న తీరుపై ప్రత్యేక నిఘా ఉంచాలని అన్నారు. సర్పంచుల పదవీ కాలం కూడా మరో రెండు నెలల్లో ముగిసిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం చేసిన పనులకు నిధులు విడుదల చేయాలని, అలాగే గౌరవ వేతనం తాలూకు బకాయిలు నేటివరకు వెంటనే చెల్లించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్‌ని కోరుతున్నట్లు వీరభద్రాచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాండు రంగారావు, ప్రజ్యోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పోతినేనివారిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

## హాజరుకానున్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యేలు ఏలూరి, నరేంద్రవర్మ

మార్టూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్థంతిని పురస్కరించుకొని ఆదివారం కారంచేడు మండలం పోతినవారి పాలెంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్రవర్మలు పాల్గొననున్నారు. ఉదయం 11 గంటలకు పోతినవారిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, వేగేశన నరేంద్ర వర్మలతో కలిసి ఆవిష్కరించనున్నారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.కోటి వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనులతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టనున్నారు. తదుపరి అనంతవరంలో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాటిక పోటీల ముగింపు వేడుకల్లో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. అలాగే ఉదయం 10 గంటలకు మార్టూరులో నూతనంగా ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సందర్శించనున్నారు. ఈ కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీ నేతలు పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయా మండలాల పార్టీ నేతలు పిలుపునిచ్చారు.



# పిల్లి జయరావు కాంస్య విగ్రహావిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను అవగాహన చేసుకుని బడుగు బలహీన వర్గాల ప్రజలకు జ్ఞానమే సంపదగా భావించి గ్రామంలోని ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరు చదువుకోవాలని తన జీవితకాలం ప్రజలను చైతన్యపరిచిన పిల్లి జయరావు కాంస్య విగ్రహం ఏర్పాటులో గ్రామస్తులందరూ కలిసి రావడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్సీ, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకర్ పేర్కొన్నారు. సూరారెడ్డిపాలెం టు ఈతముక్కల రహదారిలో కొత్తపట్నం మండలం సంకువాని గుంట వద్ద ఏర్పాటుచేసిన పిల్లి జయరావు కాంస్య విగ్రహాన్ని శనివారం ప్రొఫెసర్ డా. కసుకుర్తి జగదీష్ బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జయరావు మాస్టర్ భార్య పిల్లి విజయమ్మ, కుమారుడు పిల్లి రవికుమార్, కుమార్తె తానికొండ జన్నమ్మ, పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారి ఏకా మురళీ, డి.యం.ఆర్ శేఖర్, పిల్లి లాజర్, చిడితోటి కోటేశ్వరరావు, చక్కా రత్నాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వెనిజులాపై అమెరికా దురాక్రమణను ఖండించాలి: ఎస్కె మాబు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వెనిజులాపై అమెరికా సామ్రాజ్యవాదం సాగిస్తున్న దురాక్రమణ దాడులను ప్రజలంతా ఏకగ్రీవంగా ఖండించాలని సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. శనివారం ఒంగోలు సుందరయ్య భవన్‌లో ఈ మేరకు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె. మాబు మాట్లాడుతూ వెనిజులా స్వతంత్ర దేశం అని, అక్కడి ప్రజలు తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకునే హక్కు కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. సహజ వనరులపై ఆధిపత్యం కోసం అమెరికా లాంటి సామ్రాజ్యవాద శక్తులు వెనిజులాపై ఆర్థిక ఆంక్షలు, రాజకీయ జోక్యాలు, దాడులకు పాల్పడటం మానవ హక్కుల ఉల్లంఘనకు నిదర్శనమని విమర్శించారు. వ్యతిరేక పోరాటంలో ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడగలమని తెలిపారు. వెనిజులాపై అమెరికా జోక్యాన్ని ఖండిస్తూ జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించినట్లు నాయకులు వెల్లడించారు.




# రికార్డుల రూమును పరిశీలించిన డిఆర్వో ఓబులేసు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శనివారం జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు కలెక్టరేట్‌లోని రికార్డు రూమును సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఇటీవల జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రకాశం జిల్లా నుండి నూతనంగా మార్కాపురం జిల్లా ఏర్పడినందున, మార్కాపురం జిల్లాకు సంబంధించిన రికార్డులను సదరు జిల్లాకు పంపుటలో భాగంగా రికార్డుల విభజన ప్రక్రియను జిల్లా రెవెన్యూ అధికారి, సంబంధిత సెక్షన్ అధికారులతో కలసి పరిశీలించారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంట కలెక్టరేట్ ఎఓ టి. రవి, సంబంధిత సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.



# బిఎస్ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేత మధుమహీ టీమ్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగ సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురంలోని కెజిబివి సమీపంలో జరిగిన బియస్‌ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతగా సిఎస్ పురం పట్టణానికి చెందిన మధుమహీ టీమ్ విజేతగా నిలిచి ప్రధమబహుమతి, నెల్లూరు ఎన్‌ఎస్‌ఆర్ టీమ్ రన్నరుగా నిలిచి రెండవ బహుమతి, సిఎస్ పురంకు చెందిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ టీమ్ తృతీయ స్థానంలో రాణించి మూడవ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి స్థానిక బస్టాండ్ కూడలివద్ద జరిగిన బహుమతుల ప్రధానోత్సవంలో స్థానిక యస్ఐ యం.వెంకటేశ్వర నాయక్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రధమబహుమతి దాత జివిఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుంటిమడుగు శ్రీనివాసవర్మ 1,00,116 రూపాయలు, రెండవ బహుమతి దాత జిల్లా షీప్ సొసైటీ చైర్మన్ తోడేటిగోపి 70,116 రూపాయలు, మూడవ బహుమతి దాత మండల టిడిపి కోశాధికారి కేశనపల్లి యేసుదాసు 50,116 రూపాయలు సమకూర్చగా విజేతలకు బహుమతులు యస్ఐ వెంకటేశ్వరనాయక్, బహుమతులు షీల్డ్ దాతలు, ప్రముఖులు, నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పండుగల సందర్భంగా యువతను ఉత్సాహపరిచేలా క్రీడలు, వివిధ రకాల పోటీలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం దాతల సహకారంతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, టిడిపి జనసేన బిజెపి నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.



## దేవస్థానంలో అన్నమాచార్య కీర్తనలు

నగరం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నగరం-గిరిపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గుంటూరు ఏటుకూరుకు చెందిన బాలయ్య, అనూరాధలచే ఆలపిం చిన అన్నమాచార్య కీర్తనలు శ్రోతలను అలరింపజేశాయి. శనివారం దేవస్థానంలో స్వామివారికి అర్చకులు కోగంటి శ్రీనివాసాచార్యులు ప్రత్యేక అలంకరణతో పూజా కార్యక్రమం నిర్వహించారు. తభక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తూనుగుంట్ల జగన్‌కుమార్, యల్లాప్రగడ సీతాపతి తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

కనిగిరి, మేజర్‌న్యూస్: జననీ చారిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థల సంయుక్త సహకారంతో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో అమరావతి గ్రౌండ్స్‌లో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి మొత్తం 68 మంది హాజరై ఉచిత వైద్య సేవలు పొందారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి ఉచిత కంటి పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షల తోపాటు ఉచిత కంటి అద్దాలు, కంటి చుక్కల మందులు పంపిణీ చేయడం జరిగి ంది. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శివాని కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్‌కు ఎంపికైన వారిని 18 న ఉదయం 10గంటలకు అమరావతి గ్రౌండ్స్ నుంచి ప్రత్యేక వాహనంలో ఆసుపత్రికి తరలించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో తెలుగు మహిళలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: ఆదివారం విశ్వ విఖ్యాత నటసార్వభౌమ ఎన్టీరామారావు 30వ వర్ధంతి సందర్భంగా బేస్తవారిపేట పంచాయతీ ఆవరణలో వర్ధంతి కార్యక్రమం, ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు బేస్తవారిపేట టౌన్ తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఉచిత వైద్య శిబిరంలో చికిత్స చేయించుకోనేవారు తమ ఆధార్ కార్డును తప్పనిసరిగా తమ వెంట తెచ్చుకోవాలన్నారు. శనివారం మధ్యాహ్నం ఉచిత అన్నదానం నిర్వహిస్తున్నట్లు మండలంలోని తెలుగు దేశం పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొనలని వారు కోరారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండలంలోని అడవులదీవి పంచాయతీ కాటూరివారిపాలెంలో అంకమ్మ తల్లి గుడి వద్ద గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ఆకట్టుకునే ముగ్గులతో సందడి చేశారు. విజేతలకు ప్రథమ బహుమతిగా గ్రైండర్‌ను వర్షిత మెడికల్స్ అడవులదీవి (కాటూరి గుడారయ్య) అందించగా, ద్వితీయ బహుమతిగా మిక్సీని కాటూరి భవాని శంకర్, తృతీయ బహుమతిని నాగలంక డాక్టర్ సమీపంలోని యువకులు, నాలుగో బహుమతిగా రైస్ కుక్కర్‌ను ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకుడు మోర్ల రాంప్రసాద్, కాటూరి గుడారయ్య, వి.నాగబాబు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న 25 మంది మహిళలకు లాంఛనంగా హార్డ్ బాక్స్‌లను ఆడపడుచులుగా బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా మోర్ల రాంప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సామాజిక ఐక్యతను పెంపొందిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ మహిళల్లో సృజనాత్మకతను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పేదప్రజలకు వైద్యఖర్చుల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పేదప్రజలకు వరం అని టిడిపి నాయకులు అన్నారు. మండలంలోని నల్లమడుగుల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును భాదితులు పిడతల వెంకటేశ్వర్లుకు పంచాయతీ టిడిపి అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలని వైద్యఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థికసాయం అందజేస్తున్నట్లు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పరిపాలన చేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుర్రం నాగేశ్వరరావు, డాక్టర్ షేక్ అక్బర్, చింతగుంట్ల మాల్యాద్రి, యస్.కొండయ్య, షేక్ ఖాజావలి(టైలర్), జి.రమణయ్య, వై.రామయ్య, జి.వీరబ్రహ్మం, ప్రసాద్, స్థానిక టిడిపి అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మలబార్‌లో 'బ్రైడల్ జ్యువెలరీ షో' ప్రారంభం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న అతిపెద్ద బంగారు నగల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, తమ 'బ్రైడల్ జ్యువెలరీ షో'ని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ఒంగోలు షోరూంలో ప్రారంభించారు. ఈ "బ్రైడల్ జ్యువెలరీ షో' ఈ నెల 17 నుండి 24వ తేది వరకు కొనసాగుతుంది. ఈ ప్రచారానికి ఎంపిక చేసిన ఇతివృత్తం. ఈ ఇతివృత్తం ద్వారా భిన్న ప్రాంతాలు, విభిన్న సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలు ప్రదర్శించబడతాయి. భారత దేశంలో వివాహం అనేది రోజుల తరబడి చేసుకొనే అతి పెద్ద వేడుక. తన వివాహం తనకెప్పటికీ సుమధురమని భావించేలా 'ంష్ట్రశీష ్త్రవ ఖు౦' సందేశంతో ముందుకు వచ్చింది. కొత్త పెళ్లికూతురి అందచందాల నుండి పొందిన ప్రేరణతో విస్మయపరిచే ఆభరణాల సేకరణలను ఈ ప్రచారంలో భాగంగా ప్రదర్శిస్తోంది మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్. అంతే కాకుండా, మలబార్ గోల్డ్ డైమండ్స్ ఇతర బ్రాండ్లు అయిన భారతీయ వారసత్వ ఆభరణాలు, హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ ' డివైన్ల, వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్ల, అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' మొదలైనవి కూడా ఈ ప్రచారంలో చోటుచేసుకున్నాయి. ఈ ప్రదర్శనలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రత్యేకమైన ఆఫర్ సైతం అందిస్తోంది. ప్రతి వజ్రాభరణం వజ్రం విలువపై 30శాతం వరకు తగ్గింపు, ఈ ఆఫర్ ఈ నెల 26వ తేదీ వరకు మాత్రమే, నియమ, నిబంధనలు వర్తిస్తాయి.



## పట్టణ మహిళా సబ్ ఇన్‌స్పెక్టర్‌గా రాజ్యలక్ష్మి

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ మహిళా సబ్ ఇన్స్పెక్టర్ గా దాసరి వెంకట శ్రీ రాజ్యలక్ష్మి శనివారం బాధ్యతల స్వీకరించారు ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ను పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ మల్లికార్జునరావును కలిసి పుష్పగుచు అందజేసి విధులలో చేరారు.

## ఎన్‌టిఆర్ వర్ధంతిని విజయవంతం చేయండి: ఎస్‌టిఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: నేడు తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమము హనుమంతునిపాడు పార్టీ కార్యాలయం నందు నేడు ఉదయం 10గంటలకు జరుగును. ఈ కార్యక్రమానికి 23 పంచాయతీల గ్రామా పార్టీ అధ్యక్షులు ప్రధానకార్యదర్శులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్, అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మహిళాలు టిడిపి కార్యకర్తలు తప్పకుండా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మండల పార్టీ అధ్యక్షులు సానికొము తిరపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం హనుమంతునిపాడు గవర్నమెంట్ హాస్పిటల్ నందు పేషెంట్స్‌కి బ్రెడ్లు, ఫ్రూట్స్ పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతుందని తెలియచేశారు.



## లబ్దిదారులకు వంట పాత్రలు పంపిణీ

నగరం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బోరమాదిగపల్లి శివారు జంగంలంక యానాదికాలనీలో ఇటీవల సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన ఇద్దరు లబ్దిదారులకు యానాది మహానాడు ఆల్ ఇండియా సంఘం సమకూర్చిన వంటపాత్రలు, బియ్యం డ్రమ్ములు, బకెట్లు, దుప్పట్లు శనివారం పంపిణీ చేశారు. ఇటీవల ప్రమాదవశాత్తు పూరిళ్లు దగ్ధమై కట్టుబట్టలతో నిరాశ్రయులైన కోనేటి వర్ధమ్మ, తుపాకుల వెంకటలక్ష్మిలకు బోరమాదిగపల్లి టీడీపీ గ్రామ అధ్యక్షుడు పమిడిపాముల వీరయ్య ద్వారా పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొమరగిరి నాగేశ్వరరావు, ఆరు జిల్లాల ఇన్‌చార్జి చలివేంద్ర వెంకయ్య, మండల తెలుగుదేశంపార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కొమరగిరి కోటేశ్వరరావు, నక్కా వెంకటేశ్వరరావు, చేవూరి వీరాంజనేయులు, నంబూరు వెంకటేశ్వరమ్మ, చేవూరి మహాలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## లక్ష ఆర్థిక సాయం అందజేత

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఇటీవల ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన తమ మిత్రుని కుటుంబానికి వేటపాలెం బీబీహెచ్ కళాశాల ఎస్ఎస్సి--1998 బ్యాచ్ విద్యార్థులు శనివారం లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఈ బ్యాచ్ విద్యార్థులు 2016లో వాట్సాప్ గ్రూపుగా ఏర్పడి, తమ బ్యాచ్‌కు చెందిన మిత్రులను కోల్పోయిన ప్రతిసారీ వారి పిల్లల చదువులకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ వస్తున్నారు. ఇంతకు ముందు మృతి చెందిన దేవన కళ్యాణ్, గుగ్గిలం శ్రీనివాసరావు, నాయుడు ప్రశాంత్ రెడ్డి, దారా జెస్సిల కుటుంబాలకు కూడా ఇదే విధంగా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. తాజాగా బాణాల లక్ష్మీనారాయణ కుటుంబానికి లక్ష రూపాయల విలువైన పోస్టల్ డిపాజిట్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్, రబ్బాని, కరీమ్, చంద్రశేఖర్ రెడ్డి, రత్నం, సురేష్, ఎస్. సురేష్, అయ్యప్ప, చిరంజీవి పాల్గొన్నారు.







## మంగళగిరి ప్రీమియర్ లీగ్-4లో ఎమ్మెల్యే ఏలూరి సందడి



పర్చూరు, మేజర్‌న్యూస్: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి బైపాస్ రోడ్డులోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (బోగి ఎస్టేట్స్)లో నిర్వహిస్తున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 క్రికెట్ పోటీల్లో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పాల్గొని సందడి చేశారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తముల అశోక్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బోగి ఎస్టేట్స్‌కు చేరుకోగా, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి క్రీడాకారులను పరిచయం చేసుకొని వారి వివరాలు తెలుసుకున్నారు. కొద్దిసేపు మైదానంలో క్రికెట్ ఆడి ఆటగాళ్లను ఉత్సాహపరిచారు. తదనంతరం మ్యాచ్‌ను తిలకిస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును జ్ఞాపికతో సత్కరించారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి బాటలు వేయవచ్చని ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## నేడు ఎన్టీఆర్ 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి: ఉగ్ర

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేడు ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని తెలుగు దేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. ఒంగోలు పార్లమెంటు పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో, ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి పేదలకు కూడు, గుడ్డ, నీడ అందించిన ఆ మహా నాయకుడు నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, పార్టీ అభిమానులు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్టీఆర్ ఆశయాలను స్మరించుకుంటూ ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పించాల్సిందిగా కోరారు.



## జేసి గోపాలకృష్ణను కలిసిన ఎంపి మాగుంట

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం సాయంత్రం జిల్లా సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణని మర్యాదపూర్వకంగా కలెక్టరేట్లో కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై జేసితో చర్చించారు. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

# ఆత్మగౌరవానికి అక్షర రూపం ఎన్టీఆర్

- సినిమా నుంచి సింహాసనం వరకూ చరిత్ర సృష్టికర్త
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఎన్టీఆర్
- నేడు ఒంగోలులో ఆధునీకరించిన విగ్రహావిష్కరణ



నటనతో నవరసాలను పలికించిన తారక రాముడు పాలనతో పేదల గుండెల్లో రాజుగా నిలిచిన నాయకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్). ఆయన వర్ధంతి సందర్భంగా తెలుగు నేలంతా ఆ మహానాయకుడి జ్ఞాపకాలతో నిండింది. తెలుగువాడి ఆత్మగౌరవం" అనే నినాదంతో రాజకీయాల్లోకి వచ్చి ఎన్టీఆర్ చరిత్ర సృష్టించారు. 1983లో అధికారాన్ని సాధించి దేశ రాజకీయాలనే మలుపు తిప్పిన నాయకుడిగా నిలిచారు. అటువంటి మహనీయుడి ఆధునీకరించిన విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు.

**సూర్యప్రతినిధి, ఒంగోలు**

తెలుగు వారి గర్వానికి, గౌరవానికి, ఆత్మ గౌరవానికి చిరునామాగా నిలిచిన మహానాయకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్). నటుడిగా వెండితెరపై దేవతలు, రాజులు, వీరులను ఆవిష్కరించిన ఆయన రాజకీయాల్లోకి వచ్చి ప్రజల పాలనకు కొత్త అర్థం చెప్పారు. ఆయన వర్ధంతి సందర్భంగా తెలుగు నేల అంతా ఎన్టీఆర్ జ్ఞాపకాలతో నిండిపోయింది. ఎన్టీఆర్ పేరు వినగానే ముందుగా గుర్తుకు వచ్చేది తెలుగు జాతి ఆత్మగౌరవం. సినిమాల్లో శ్రీకృష్ణుడు, రాముడు, కర్ణుడు వంటి పాత్రల ద్వారా ధర్మం, న్యాయం, ధైర్యాన్ని ప్రజల హృదయాల్లో నాటిన ఎన్టీఆర్డఅదే విలువలను రాజకీయాల్లోనూ ఆచరించారు. సినీ రంగంలో ఆయన ప్రవేశం ఒక విప్లవం. అప్పటి వరకు అణగారిన స్థితిలో ఉన్న తెలుగు భాషకు, సంస్కృతికి ఆయన సినిమాల ద్వారా అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. “తెలుగు వాడు తలెత్తుకుని నడవాలి” అనే భావనను తన నటనతో ప్రజల్లో నాటారు. 1982లో స్థాపించిన తెలుగుదేశం పార్టీతో ఎన్టీఆర్ రాజకీయాల్లో సంచలనం సృష్టించారు. “తెలుగువాడి ఆత్మగౌరవం” అనే నినాదంతో ప్రజల మధ్యకు వెళ్లిన ఆయన, కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని సాధించి దేశ రాజకీయ చరిత్రలో అరుదైన ఘనత సాధించారు. ముఖ్య మంత్రిగా ఆయన అమలు చేసిన రూ.2కే బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కులు, గ్రామీణాభి వృద్ధికి పెద్దపీట, పేదలకు సంక్షేమం వంటి నిర్ణయాలు ఇప్పటికీ పాలకులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. పాలన అంటే ప్రజల కోసం ఉండాలనే సందేశాన్ని ఎన్టీఆర్ తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఇక మన మధ్య లేకపోయినా ఆయన మాట, ఆయన బాట, ఆయన ఆశయం ఇప్పటికీ కోట్లాది మంది గుండెల్లో జీవిస్తూనే ఉన్నాయి. రాజకీయాలకు అతీతంగా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న అరుదైన నాయకుడు ఎన్టీఆర్.

**నేడు ఆధునీకరించిన విగ్రహావిష్కరణ**

ఒంగోలు నగరంలోని అద్దంకి బస్టాండ్ లో ఆధునీకరించిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, సంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్, మేయర్ గంగాడ సుజాత తదితరులు పాల్గొననున్నారు.

## నేడు ఒంగోలులో ఆధునీకరించిన ఎన్టీఆర్ విగ్రహ ప్రారంభోత్సవం

### అద్దంకి బస్టాండ్‌లో విగ్రహావిష్కరణ, వర్ధంతి సభ, రక్తదాన శిబిరం, అన్నదానం

### పార్టీ నేతలతో కలిసి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం ఆధునిక హంగులను సంతరించుకుంది. నేడు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా నేడు ప్రారంభోత్సవానికి సిద్దంగా ఉంది. ఒంగోలులో పలు కార్యక్రమాలు చేపట్టారు. ఎన్టీఆర్ విగ్రహం ప్రారంభోత్సవం, వర్ధంతి సభ నిర్వహణ ఏర్పాట్లపై దామచర్ల జనార్దన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా వర్ధంతి ఏర్పాట్లను పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా



అద్దంకి బస్‌స్టాండ్‌లో ఎన్టీఆర్ విగ్రహం ప్రారంభోత్సవం, వర్ధంతి నిర్వహించుకోవాలని అందరూ భాగస్వాములు అయ్యేలా కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ పార్టీ కార్యాలయం నందు జరుగుతున్న ఏర్పాట్లపై పరిశీలించారు. రక్తదాన శిబిరం, అన్నదానం విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కమిటీల వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ వర్ధంతి కమిటి, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్తు టారిఫ్ నిర్ణయానికి ప్రజాభిప్రాయం: ఎస్ఈ

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యుత్ టారిఫ్‌ను నిర్ణయించడానికి ఏపిఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణకు శ్రీకారం చుట్టినట్లు ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరిండెంట్ కట్టా వెంకటేశ్వర్లు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 2026-2027 ఆర్థిక సంవత్సరమునకు వినియోగదారుల విద్యుత్ టారిఫ్ నిర్ణయించటానికి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఏపీఈఆర్సి) ఈ నెల 20న తిరుపతిలో, 22, 23 తేదీలలో విజయవాడలో 27న కర్నూలులో బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో పైన తెలుపబడిన తేదీల్లో అన్ని విద్యుత్ డివిజన్, సర్కిల్ కార్యాలయాలలో ప్రజభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. మూడు రోజుల పాటు ఈ నెల 20న తిరుపతిలో, 22, 23 తేదీల్లో విజయవాడలో 27 తేదీన కర్నూలులో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రత్యక్షంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా విద్యుత్ వినియోగదారులు వారి అభిప్రాయాలను తెలియజేశారు. ప్రకాశం జిల్లా నుంచి ఒంగోలు సర్కిల్ కార్యాలయంలో కందుకూరు డివిజన్, కనిగిరి డివిజన్, దర్శి డివిజన్, మార్కాపురం డివిజన్ కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమంలో పాల్గొని వారి అభిప్రాయాలను మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 లోపు తెలియజేయవచ్చు. వినియోగదారుల అభిప్రాయాలను ఏపిఈఆర్సి వెబ్సైట్లో కూడా అప్లోడ్ చేయవచ్చు. వ్యక్తిగతంగా తెలియ జేసే వినియోగదారులు ముందుగా వారి పేర్లను ఏపిఈఆర్సి సెక్రటరీ వద్ద రిజిస్టర్ చేసుకొనవలెను. వినియోగదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని వారి అభిప్రాయాలను తెలియజేయాలని ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ సూపరిండెంట్ కట్టా వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## శివయ్యకు మాస శివరాత్రి పూజలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: పుష్యమాసం శనివారం మాస శివరాత్రి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శైవ క్షేత్రాలలో ముక్కంటికి అభిషేక క్రతువులు నిర్వహించారు. ఒంగోలు లాయర్‌పేట షిర్డి సాయిబాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న మరకత శివలింగానికి, కేశవస్వామి పేటలోని కాశీ విశ్వేశ్వర స్వామికి , అంజయ్య రోడ్డు లోని పంచముఖ శివ సాయి శివాలయంలో, బాలాజీరావు పేట దుర్గామల్లేశ్వరి దేవస్థానంలో, సంతపేట షిర్డి సాయిబాబా మందిరంలో ఉపాలయంగా ఉన్న కాశీ విశ్వేశ్వరునికి, మిరియాల పాలెం శివాలయంలో, మంగమూరు రోడ్డు గాంధీనగర్



సీతా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో, నెహ్రూకాలనీలోని దుర్గామల్లేశ్వరి దేవస్థానంలో, నగరంలోని వివిధ శివాలయాలలో ఆలయ అర్చకులు అభిషేకాలు బిల్వ దళాలతో అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి జరిగే అభిషేకాన్ని తిలకించి తీర్థ ప్రసాద వితరణలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిరోధక చట్టం 2006పై అవగాహన



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జిల్లా ఆరవ అదనపు కోర్టు జడ్జి కే.శ్యాం బాబు, ఆదేశాల మేరకు కర్లపాలెం మండలం, కర్లపాలెం గ్రామ సచివాలయం నందు జరిగిన అవగాహన సదస్సులో ప్యానల్ అడ్వకేట్ దగ్గుమళ్ళి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సమాజంలో బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని సభ్య సమాజంలో బాల్య వివాహాలు వలన లింగ వివక్షతను రూపుమాపాలని, బాలికలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని, వారు సమాజంలో వివక్షతకే గురవుతారని, సామాజిక నష్టాలు కలుగుతాయని, దేశానికి ఆర్థిక నష్టాలు వస్తాయని, బాలికలు జీవితాన్ని నష్టపోతారని, గృహహింసకు లోను అవుతారని, తద్వారా పేదలకానికి నెట్టబడతారని, దీర్ఘకాలిక ప్రభావాలకు, మానసిక ఒత్తిడికి, శారీరక బలహీనతకు, అనారోగ్యానికి గురవుతారని, మాతృ శిశు మరణాలు ఈ దేశంలో పెరుగుతున్నాయని బాల్య వివాహాలను నివారించాలంటే అత్యవసర విభాగాలైన నంబర్లకు1098, 181,100 నంబర్లకు ఫోన్ చేసి నివారించాలని, బాలికలకు విద్య ప్రోత్సాహాన్ని అందించాలని, తల్లిదండ్రులకు సదరు చట్టాల పట్ల అవగాహన కలిగించాలని, బాల్య వివాహాలను అడ్డుకునే ధైర్యం ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సదరు గ్రామ సచివాలయం పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు, గ్రామ సెక్రెటరీ పద్మావతి న్యాయ సేవ అధికార సంస్థ వాలంటరీ కే. జై శిల్ రావు పాల్గొన్నారు.

## నేడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుక



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటరత్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు ఆదివారం భట్టిప్రోలు మండల పరిధిలో గ్రామ గ్రామాన నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో విరివిగా పాల్గొంటారని ఆయన తెలిపారు.ఎన్టీఆర్ వర్ధంతి వేడుకకు రాష్ట్ర మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ఆదివారం మధ్యాహ్నం 11 గంటలకు మండలంలోని వెల్లటూరు,భట్టిప్రోలు గ్రామాలలో నున్న ఎన్టీఆర్ విగ్రహాల వద్దకు రానున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో ఆయన పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,ప్రసంగిస్తారని సాయిబాబా తెలిపారు.ఈ కార్యక్ర మాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సాయిబాబా ఈ సందర్భంగా కోరారు.




## మందా సల్మాన్ మృతికి బాధ్యులైన వారిని వెంటనే శిక్షించాలి: వైసిపి

బాపట్ల, మేజర్‌న్యూస్: ఇటీవల మృతి చెందిన మందా సాల్మన్ హత్యకు కారుకులైన వారిని వెంటనే అరెస్టు చేయాలని వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో పట్టణంలోని రథం బజార్ వైయస్సార్సీపి కార్యాలయం నుండి జమ్మలపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు, అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసుమళ్ళ వాసు, పట్టణ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు ప్రకాష్, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమ్మ ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ

మార్టూరు, మేజర్‌న్యూస్: నరసరావుపేట మండలం అన్నారం గ్రామ వాస్తవ్యులు వడ్లమూడి గోపి శిరీష దంపతులు స్థానిక అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం జరిపించి దుప్పట్లు పంపిణీ చేశారు. వారికి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా 'సంక్రాంతి ముగ్గుల పోటీలు





తర్లుపాడు, మేజర్‌న్యూస్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మార్కాపురం జిల్లా, తర్లుపాడు మండలంలోని తర్లుపాడు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ముగ్గుల పోటీలను అత్యంత వైభవంగా నిర్వహించారు. జనసేన మండల నాయకులు వెలుగు కాశి రావు, ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మార్కాపురం జనసేన పార్టీ ఇన్‌చార్జి ఇమ్మడి కాశీనాథ్, తర్లుపాడు ఎస్సై బ్రాహ్మనాయుడు, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకైన సంక్రాంతి పండుగ నాడు మహిళల కోసం ఇటువంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆయన చేతులమీదుగా బహుమతులను అందజే శారు. మొదటి బహు మతి అప్పల భవిత, గెలుపొందగా కూలర్ అందజేశారు రెండవ బహుమతి వెన్నా ధనలక్ష్మీ, గెలుపొందగా డ్రెస్సింగ్ టేబుల్ అందజేశారు మూడవ బహుమతి చింతం కల్పన, గ్యాస్ పొయ్యిని అందజేశారు. నాలుగవ బహుమతి జి సంధ్య, గెలుపొందగా రైస్ కుక్కర్ ప్రధానం చేశారు. ఐదవ బహుమతి ఐ.దీప్తి, గెలుపొందగా గ్యాస్ స్టవ్ ప్రధానంచేశారు. అంతేకాకుండా, మరో ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులుగా చీరలను పంపిణీ చేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు ఈ కార్యక్రమంలో కాపు సంఘం మహిళనాయకురాలు సిద్ధం కృష్ణ వేణి, టిడిపి నాయకులు గోసు వెంకటేశ్వర్లు, కొలగట్ల కాశీశ్వర రెడ్డి, మాజీ కోప్షన్ షేక్ అఫ్రోజ్,షేక్ బాషా, తర్లుపాడు మండల జనసేన నాయకులు సూరేసువర్ణ, కొండెబోయిన సునీల్, పఠాన్ కరిముల్లా, గడ్డం బాలరాజు, గుంటు మోషే, గంజారపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయలకు నివాళులర్పించిన బలిజ సంఘం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి బలిజ సంఘం నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. శనివారం పట్టణంలో బలిజ సంఘం నాయకులు జయంతి సందర్భంగా కుమ్మరంకట్ట సమీపంలోని శ్రీకృష్ణదేవరాయలుకు నివాళులు అర్పించినట్లు వెల్లడించారు. శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ప్రజల కోసం ఎన్నో మంచి పనులను వారు స్మరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కమతం. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గోనుగుంట్ల. నరసింహారావు, శాశ్విత ప్రధాన కార్యదర్శి యల్లా శివ కోటేశ్వరరావు, గౌరవ సలహాదారులు ముద్దర్ల. శ్రీనివాసులు, దుత్తాబాల ఈశ్వరయ్య, అప్పిశెట్టి ఉదయ్ శంకర్. బిజెపి పట్టణ అధ్యక్షులు ఎంఎల్ఓ వెంకటేశ్వర్లు, కొండయ్య, ఎల్లా శ్రీనివాసులు, ఆశుల శ్రీనివాసులు, అబ్బు. ఓబయా, బొల్లువాసు, అనప వెంకటేశ్వర్లు, బాలుడు, పుట్ట మహేశ్వర రావు, తిమ్మిశెట్టి రవి, పలువురు బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బకాయిల చెల్లింపుల్లో అసమానతలు తొలగించండి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: డీఏ బకాయిల చెల్లింపుల్లో అసమానతలు, సాంకేతిక ఇబ్బం దులను తొలగించి,రావాల్సిన బకాయిలను అందరికీ విడుదల చేయాలని ఏపీ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ అసోసియేషన్,జిల్లా అధ్యక్షులు గుర్రం మురళీమోహన్ డిమాండ్ చేశారు. శనివారం వెల్లటూరులో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొందరికి 6 విడతలు, మరికొందరికి 3 విడతలు,ఇంకొందరికి రెండు లేదా ఒక విడత చొప్పున విడుదల చేయడం సరికాదన్నారు.సాంకేతిక కారణాల వల్ల డీడీవోలు సమర్పించిన కొందరి బిల్లులను ట్రెజరీలో తిరస్కరించారని, మరికొందరి బిల్లుల సమర్పణలోనే జాప్యం కారణంగా బిల్లులు రాలేదన్నారు.కావున సిపిఎస్ ఉద్యోగులకు అందరికీ కరువు భత్యం బకాయిలు చెల్లింపు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను సంబంధిత అధికారులకు జారీ చేయవలసిందిగా మురళీమోహన్ డిమాండ్ చేశారు.



## చిన్ననాటి జ్ఞాపకాలు మరవలేనివి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు మండలంలోని దుద్దుకూరు ఆచార్యరంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 46 సంవత్సరాల తర్వాత పాఠశాల ఆవరణలో కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 1978-79 లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలు తరగతి గదిలో చేసిన అల్లరి, ఉపాధ్యాయుల దండన తదితర విషయాలు ఒక్కసారి స్మరించుకున్నారు. పూర్వ విద్యార్థులంతా కుటుంబ సభ్యులతో కలిసి వారి కుటుంబం, పిల్లలు, చేస్తున్న పనుల గురించి స్నేహితులతో పంచుకున్నారు. ఆనాడు వారికి చదువు చెప్పిన రిటైర్డ్ సైన్స్ ఉపాధ్యాయులు పి.వి. సుబ్బారావు ను పూర్వ విద్యార్థులు సత్కరించారు. ఈ కలయిక ఏర్పాట్లను పూర్వ విద్యార్థి జేష్ఠ సుబ్బారావు, పూర్వ విద్యార్థి, ప్రస్తుతం పాఠశాలలో పనిచేస్తున్న ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఉప్పల చెంచయ్యలు పర్యవేక్షించారు.



## రైతులకు మద్దతు ధర అమలు చేయాలని డిమాండ్

చీరాల మేజర్‌న్యూస్: చీరాల మండలం కావూరివారి పాలెం పంచాయతీలోని దేవుని అవతల ప్రాంత పంచాయతీల్లో ధాన్యం పండించిన రైతులను చీరాల వైయస్సార్ రైతు విభాగ అధ్యక్షుడు కావూరి రమణారెడ్డి కలిసి ధాన్యం కొనుగోలు వివరాలు తెలుసుకున్నారు. రైతుల ప్రకారం, పంట నమోదు చేయని రైతుల వద్ద రూ.1300కి, పంట నమోదు చేసుకున్న రైతుల వద్ద రూ.1450కే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధర రూ.1780 ఉన్నప్పటికీ తేమ శాతం కారణంగా ధాన్యాన్ని తిరిగి పంపుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితిపై సంబంధిత అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

## రెవిన్యూ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోండి



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండలంలోని అన్ని గ్రామాల ప్రజల భూ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 19వ తారీఖున ఉదయం 10 గంటలకు తహాశీల్దార్ కార్యాలయం నందు పిజిఆర్ఎస్ రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ నాగరాజు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్రశేఖర్ నాయుడు పాల్గొంటారని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.రెవెన్యూ సమస్యలన్నింటినీ ఒకే చోట, ఒకే రోజులో పరిష్కరించేందుకు ప్రభుత్వం పిజిఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




## ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు: అమృతవాణి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు లాంటిదని సెక్టర్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు.శనివారం వేమూరు అంగన్వాడి కేంద్రంలో బాల్య వివాహల నిర్మూలన పై తల్లులకు అవగాహన సదస్సు జరిగింది. సమావేశంలో అమృతవాని మాట్లాడుతూ బాల్య వివా హాలు చట్ట రీత్యా నేరమన్నారు.బాలికలకు 18 సంవత్సరాలు బాలురకు 21 సంవత్సరాలు లోపు వివాహాలు జరగటం చట్టరీత్యా నేరమన్నారు. చిన్న వయసులో గర్భంధాలిస్తే రక్తహీనత వస్తుందన్నారు.రక్త హీనత వలన అవయవాలు ఎదుగుదల ఉండదు అన్నారు.బాల్య వివాహాలు జరిపిస్తే లేక పాల్గొన్న ఏ వ్యక్తికైనా రెండు సంవత్సరాలు జైలు శిక్ష మరియు లక్ష రూపా యలు జరిమానా ఉంటుందన్నారు.ఆడపిల్లలు బలపడితేనే వారు మానసిక శారీరంగా అభివృద్ధిఉంటుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు తల్లులు పాల్గొన్నారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# మండలంలో వైసిపి ఇన్చార్జి అశోక్ కుమార్ పరామర్శలు



బల్లికురవ, మేజర్‌న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో శనివారం అద్దంకి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రమాదాలలో గాయపడిన వారిని పరామర్శించడంతోపాటు, అనారోగ్యం తో మృతి చెందిన కార్యకర్తల కుటుంబ సభ్యులను పలకరించి ఓదార్చారు. అనారోగ్యాలతో మంచాలకే పరిమితమైన కార్యకర్తల నాడిపట్టి,వారిలో ధైర్యం నింపారు. ముందుగా మండలంలోని గుంటుపల్లి గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గోరంట్ల శివన్నారాయణ నీ పరామర్శించి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.అనంతరం కొత్తపాలెం గ్రామంలో గ్రానైట్ క్వారీ ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాలపాటి హనుమంతరావు పరామర్శించి,, వైద్య పరీక్షల దస్త్రాలను పరిశీలించారు,. కొత్తపాలెం గ్రామం,లోనే అనారోగ్యంతో బాధపడుతున్న తాటికొండ మోహన్ రావు ను పరామర్శించి,ధైర్యం చెప్పారు.కొత్తపాలెం గ్రామంలోనే ఇటీవల అనారోగ్యంతో మరణించిన తానికొండ పేరయ్య చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వెంట మండల వైకాపా కన్వీనర్ దేవినేని కృష్ణబాబు, మద్దినేని అశోక్, మైనార్టీ సెల్ నాయకులు ఖాదర్ సాహెబ్, శ్రీనువలి, మీరావలి, మాదాల శ్రీమన్నారాయణ, నాగేశ్వరరావు, చల్లగుండ్ల వీరాంజనేయులు, మాలపాటి ఆదిబాబు, ధూళిపాళ్ల విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## మోడీ తెచ్చిన జిరామ్ జి ఉపాధి పథకం వ్యవసాయ కార్మికులుకు తీవ్రమైన నష్టం: సిపిఎం

బాపట్ల, మేజర్‌న్యూస్: పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ నీ టి నుంచి 22వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగినది శనివారం బాపట్లలో ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో సిపిఎం పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులు వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.



## జేసీని మర్యాదపూర్వకంగా కలిసిన తహసీల్దార్

పొదిలి, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం సందడి నెలకొంది. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులును తహశీల్దార్ యం.వి. కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంట వీఆర్వో కిలారి సుబ్బారావు ఉన్నారు.




## పిట్టకాయగుళ్ళ, వంగపాడు గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: పిటికాయగుల్ల, వంగపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని బెస్తవారిపేట మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ ట్రాఫిక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ అబ్దుల్ రఫీక్ రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన గ్రామసభను ఉద్దేశించి మాట్లాడుతూ మొక్కజొన్న సాగు చేసినటువంటి రైతులు మొక్కజొన్న పంటపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ దశలో కత్తెర పురుగు ఆశించే ప్రమాదం ఉందని ఎప్పటికప్పుడు రైతులు పొలాన్ని పరిశీలించి గమనించిన వెంటనే తగిన సమాచారాన్ని రైతు సేవ కేంద్రం సిబ్బందికి గాని అలాగే వ్యవసాయ అధికారికి తెలియజేయా లన్నారు. రైతులు పంట పొలాలకు యూరియా అధికంగా వాడటం వలన కలిగే అనర్థాలను రైతులకు వివరించడం జరిగింది. అవసరమైన మేరకు మాత్రమే ఏరువులను వాడాలని సూచించారు. అలాగే కందిపంట వేసిన రైతు లు తమ రైతు సేవా కేంద్రంలో ప్రోక్యుర్మెంట్ కొరకు రిజిస్ట్రేషన్ చేసుకో వాలని కోరారు కంది మద్దతు ధర కింటాకి రూ. 8వేలుగా ప్రభుత్వ నిర్ణయిం చిందని తెలిపారు. కార్యక్రమంలో పిట్టకాయగుళ్ళ అగ్రికల్చర్ అసిస్టెంట్ చేపూరి రమేష్, పిట్టకాయ గుళ్ళ, వంగపాడు రైతులు పాల్గొన్నారు.

## సిపిఎం ప్రచార ఉద్యమ గోడపత్రికలు ఆవిష్కరణ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం చట్టాన్ని పునరుద్ధరించాలని సిపియం జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక సిపియం పార్టీ కార్యాలయంలో ఉపాధిహామీ చట్టాన్ని పునరుద్ధరణ చేయాలని కోరుతూ నిర్వహించనున్న ప్రచారఉద్యమానికి సంబంధించిన గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా పలువురు ఉపాధి కూలీలకు నష్టం కలిగించి కార్పోరేట్ సంస్థలకు లబ్దిచేకూర్చేలా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో చట్టాన్ని మార్చినట్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే పాతచట్టాన్ని పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో ఊసా వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి వి.రాజ్యలక్ష్మి, రత్నారెడ్డి, యేసురత్నం, పలువురు సిపియం కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముక్కనుమ రోజున హరిదాసుతో జానపదం నాడు నేడు



బాపట్ల, మేజర్‌న్యూస్: మూడు తరాల నుండి హరిదాసుల కుటుంబం బాపట్ల మండలం బేతపూడి వెదుళపల్లి గ్రామాలలో అబశ్రీశ్రీ సంక్రాంతి నెల రోజులలో ఉదయాన్నే ఇంటింటా హరినామ సంకీర్తనలు గ్రామాల్లో ప్రజలు హరిదాసులను ఆదరిస్తున్నారు అయితే పూర్వకాలానికి నేటి. కాలానికి అనేక మార్పులు ఉన్నాయి అని నూతనతరం హరిదాసు కోటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాలు.తమ తాత గారైన యల్లమంద తండ్రిగారైన సాంబయ్య. హరిదాసులుగా ఈ గ్రామాలలో ప్రజల ఆదరణ పొందినారు గత రెండు సంవత్సరాల నుండి మూడవ తరానికి చెందిన కోటేశ్వరరావు యువకుడిగా ఈ హరిదాసు. భక్తి గీతాలు హరినామ సంకీర్తనలు జానపద. గీతాలు ఆలపిస్తానన్నారు. భారతీయ తెలుగు సంస్కృతి లోని ఒక ప్రధాన భాగంగా హరిదాసుగా గ్రామాలనుసందర్శించడం. సంతృప్తికరం అని అన్నారు.మన సాంప్రదాయ కళారీతులలో. పొద్దుపొడుపున ఇంటింటికి.. ఇంటింటికి తిరిగి. సాంప్రదాయ. భజన కీర్తన లను ఆలపించడం అనేది ఒక అద్భుతమైన. జానపద ప్రక్రియ ఏనాటికి ఈనాటికీ కొనసాగిస్తున్న ఈ జానపద కళారీతులను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజం మీద ఉన్నది అని కోట వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.

## కమిషనర్‌ను కలిసిన టిడిపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మారుతీ రావు ను తెలుగుదేశం పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ శాలువా కప్పి, పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం పట్టణంలోని పలు సమస్యలపై కమిషనర్ తో చర్చించారు. పొదిలి పట్టణ అభివృద్ధికి, ప్రజ ల మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భ ంగా నాయకులు పేర్కొన్నారు. కమిషనర్ మారుతీ రావు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో రాజకీయ నాయకులు, ప్రజలు సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, సామి రాజా, షరాబు మారి తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయండి

- ముస్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అసంపూర్తి పనులను తక్షణమే గుర్తించి, వాటిని పూర్తి చేయడం ద్వారా ప్రజల ఇబ్బందులను తొలగించాలని కనిగిరి మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధికారులను ఆదేశించారు. శనివారం 'సమస్యల పరిష్కారం' కార్యక్రమంలో భాగంగా 5వ వార్డులో పర్యటించారు. ముఖ్యంగా వార్డులోని కొన్ని డ్రైనేజీ కాలువలు, కొత్తగా నిర్మించిన రోడ్లు సగంలోనే నిలిచిపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోం దని ప్రజలు వాపోయారు. అసంపూర్తిగా వది లేసిన నిర్మాణాల వల్ల అపరిశుభ్రత పెరగడమే కాకుండా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఫిర్యాదులపై స్పందించిన ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ క్షేత్రస్థాయిలో అసంపూర్తి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రారంభించి అసంపూ ర్తిగా వదిలేసిన రోడ్లు, కాలువలను సంబంధిత అధికారులు వెంటనే గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాల న్నారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచి ంచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దేవరాజ్, స్థానిక నాయకులు దావీదు, సారమ్మ, జార్జి, కోటయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## చట్టవిరుద్ధ ఆటకు బహిరంగ ప్రచారం

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పంచాయితీ పరిధిలోని కటారి వారి పాలెం గ్రామంలో చట్టవిరుద్ధమైన 'బొప్పాయి గుళ్లు' అనే ఆటను బహిరంగంగా నిర్వహిస్తూ, దానికి సంబంధించిన వీడియోను గ్రామానికి చెందిన ఓ పెద్ద తన సొంత వాట్సాప్ స్టేటస్‌లో పెట్టుకోవడం తీవ్ర వివాదాస్పదంగా మారింది.చట్టానికి విరుద్ధమైన ఈ ఆటను ఆడించడమే కాకుండా, అది జరుగుతున్న దృశ్యాలను బహిరంగంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం పట్ల గ్రామస్తులు, ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. గ్రామ పెద్ద హోదాలో ఉన్న వ్యక్తే ఈ తరహా అక్రమ ఆటకు ప్రోత్సాహం ఇస్తూ వీడియోను స్టేటస్‌లో పెట్టుకోవడం సమాజానికి తప్పుదారి చూపే చర్యగా ప్రజలు విమర్శిస్తున్నారు.ఈ ఆట చట్టవిరుద్ధమైనదని తెలిసినప్పటికీ, ఎలాంటి భయం లేకుండా బహిరంగంగా నిర్వహించడమే కాకుండా వీడియోను సోషల్ మీడియాలో ఉంచడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి చర్యల వల్ల యువత తప్పుదోవ పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ వీడియోనే ఆధారంగా తీసుకుని సంబంధిత వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసు శాఖతో పాటు సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై తక్షణమే స్పందించి, చట్టవిరుద్ధ ఆటలను పూర్తిగా అరికట్టాలని కోరుతున్నారు.అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉదాహరణాత్మక చర్యలు తీసుకుంటేనే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు.

## నేడే ఎన్టీఆర్ వర్ధంతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఈనెల 18వ తేదీన ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అన్న నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు, ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో ఉదయం 8గంటలకు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు, లెజండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ (మహా రక్తదానం) కార్యక్రమం నిర్వహించనున్నారు. గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు మరియు యువకులు ఈ మహా రక్తదాన కార్యక్రమంలో విరివిగా పాల్గొని, రక్తదానం చేసి ఎన్టీఆర్‌కు ఘనమైన నివాళులు అర్పిద్దాం. రక్తదానం చేయండి...ప్రాణదాతలు కండి. విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపం, బస్టాండ్ రోడ్, గిద్దలూరు సమయం : ఉదయం 8 గంటలకు ప్రారంభం. అప్పిశెట్టి ఉదయ్ శంకర్ భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు డాక్టర్ జెవి నారాయణ, భారతీయ జనతా పార్టీజిల్లా జనరల్ సెక్రటరీ ప్రకాశం జిల్లా తెలిపారు.